వాడికి అయిదేళ్ళప్పుడు భోగినాడు రేగిపళ్ళు, పువ్వులు, శనగలు, అక్షతలు, రాగి పైసలు అన్నీ కలిపి నెత్తిమీద పోస్తే చప్పట్లు కొట్టి కిలకిలా నవ్వుతూ ఎగిరాడు. ఆ నవ్వు ఇంకా వినిపిస్తూనే ఉంది...ఆ నెత్తిమీదనే ఈనాడు మట్టి వేయవలసి వచ్చింది...

నెమ్మదిగా బరువుగా నడుస్తున్నాను. నాతోకూడా ముగ్గురు వస్తున్నారు. ముగ్గురూ స్నేహితులే. మా ముందు గుర్రబ్బండీ మరీ నెమ్మదిగా నడుస్తోంది. గుర్రబ్బండీలో ప్రసాదు పడుకుని ఉన్నాడు. ప్రసాదులో చలనం లేదు. స్నేహితుల్లో సీతాపతి ఒకడు. నవ్వుతున్నాడు. నవ్విస్తున్నాడు. మాట్లాడుతున్నాడు. మాట్లాడిస్తున్నాడు. సిగరెట్టు తాగుతున్నాడు. నా చేత తాగిస్తున్నాడు. యాంత్రికంగా పొగ వదులుతున్నాను. మిగతా ఇద్దరూ రమాపతి, విశ్వం. వీళ్లిద్దరూ తడీపొడీగా మాట్లాడుతున్నారు. సీతాపతి ఇంగ్లీషు నవలలు తెగ చదువుతాడు. ఎప్పుడు చెప్పినా ఏదో కొత్త నవల్లోని కథే చెబుతాడు.



'వెంచాళ'

వెర్రిగా నవ్వుతాడు. జోక్సు విసురుతాడు. ఆ జోక్సులో అప్పుడప్పుడు శృంగారం ఒలకబోస్తుంటాడు... నేను వాళ్ల దృష్టిలో చాలా తీవ్రమయిన మనిషిని. నాకు కోపం చాలా ఎక్కువ.

బండిలో చలనం లేకుండా పడుకుని ఉన్న ప్రసాదునే చూస్తున్నాను. సీతాపతి మాటలు వింటున్నా తలకెక్కడం లేదు. వాళ్లందరితోపాటు నవ్వుతూనే ఉన్నాను. ఆ నవ్వు పేలవంగా ఉంది. సీతాపతి ఈ మధ్య ఓ నవల చదివాడుట! దాని పేరు 'జింజర్‌మాన్'. ఆ నవలలోని కథానాయకుణ్ణి గురించి విపరీతంగా చెబుతున్నాడు. "ఆ నవల చదవని జీవితం ఏం జీవితమోయ్!" అంటున్నాడు. ఆ కథానాయకుడి పేరు డేంజర్‌ఫీల్డుట. .. వాణ్ణి మాటలతో ఆరాధిస్తున్నాడు.

"అలాంటి పచ్చిశృంగారం కథలు నా దగ్గిర చెప్పక. . ." అని నాజూగ్గా విసుక్కున్నాను.

నేనే పరిస్థితుల్లో ఉన్నానో గ్రహించికూడా ఇలా మాట్లాడుతుంటే నాకు విపరీతమైన కోపం వచ్చింది. వాడి ముక్కుమీద బలంగా పొడుద్దామనుకున్నాను. 'ఒరి, రాస్కెల్! . . .' అనుకున్నాను. ఆ మాట బయటకు అనడానికి సభ్యత అడ్డు వచ్చింది. . .

రెండు చేతులతోను ముఖం కప్పుకున్నాను. దుఃఖం కట్టలు తెంచుకుని వస్తోంది. అంత పెద్దగా ఏడవడం బాగా లేకపోయినా ఆగేటట్టు లేదు. చేతిగుడ్డతో రెండు కళ్లూ తుడుచుకున్నాను. బండిలో ప్రసాదు. . . బండి నెమ్మదిగా వెళుతున్నది. వెనక నేను నెమ్మదిగా

యునిసెఫ్ గ్రీటింగ్ కార్డ్

నడుస్తున్నాం.

"సూర్యుడు ఉదయిస్తాడు. అస్తమిస్తాడు. ఇది నిజం కాదంటావా?"

. . . .

"మొదట వెలుతురు. . . తరవాత చీకటి. . . ఇదికూడా నిజం కాదంటావా?"

. . . .

"ప్రపంచంలో మామూలుగా జరిగేదే జరిగింది. . . తేలిగ్గా తీసుకో, బ్రదర్. . ."

ఇలా అంటున్నాడు. లాగి లెంపకాయ కొడదామనిపించింది. నేను కోపగించుకుంటే నన్ను ఒంటరివాణ్ణి చేసి వాళ్ళు ముగ్గురూ వెళ్ళిపోతారు.

విశ్వేరో ఓదారుద్దామని కూడా వస్తేంటే ఇంత అవహ్యకరంగా ప్రవర్తిస్తావా? అని కూడా అనగలడు సీతాపతి. సీతాపతి ఎప్పుడూ జీవితంతో ఆడుకునే మనిషి. . . మనవ్వుల్లో ఏదుంటే అది అనేస్తాడు.

మేం బయలుదేరి చాలా సేపయింది. . .

చీకటి పడుతూ పెరుగుతూ ఉంది. . .

రమాపతి ఏవో సినిమా కబుర్లు చెబుతున్నాడు.

ముగ్గురూ మూడు రకాలుగా ప్రయత్నం చేస్తున్నారు, నన్ను ఏ లోకంలోకో తీసుకువెళ్ళాలని. నా కేమీ కనిపించడం లేదు, వినిపించడం లేదు—ఎదురుగా పోతున్న బండి, బండిలో ప్రసాదు, వెళుతూ బండివేస్తున్న చప్పుడు తప్ప. బండివాడు బీడీ తాగుతూ పొగ వదులుతున్నాడు. ఆ పొగ ప్రసాదుమీదుగా వెళుతున్నది.

చీకటి ముసురుకుంటూ వస్తున్నది.

"పొద్దున ఎప్పుడో తిన్న అన్నం. ఆకలి వేయడం లేదా?. . . హోటలుకు వెళ్లి ఏ దైనా టిఫిన్ తీసుకు రానా?. . ." అన్నాడు సీతాపతి. . .

నాకు నిజానికి ఆకలి వేస్తున్నది.

ఇంట్లో ఏడ్పు. . . ఏడ్పు. . . నీరసపడిపోయాను. . . ఇంతదూరం నడకతో మరీ నీరసం వచ్చింది.

"శరీరం అన్న తరవాత ఆకలి లేకుండా ఉంటుందా?. . . మనం యోగిపుంగవులం కాదుగా. . . దుఃఖం వేరు. . . ఆకలి వేరు. . ." అంటూనే హోటలువైపు పరిగెత్తేడు సీతాపతి.

'అసలే దుఃఖంతో కుళ్ళుతున్న నేను ఇంకా టిఫిన్‌కూడా తినాలా?. . . సీతాపతి వట్టి వెధవ. . .' అనుకున్నాను.

సీతాపతి దృష్టిలో ఏ పిక్నిక్‌కో, ఏ వాకింగ్‌కో వెళుతున్నట్టుగా ఉంది. పాపం సీతాపతి మంచివాడు. బండి కుదిర్చిపెట్టి నాకు సహాయం చేశాడు. చాలామంది బండివాళ్ళు రామని మొరాయించారు. రెండు గంటలు అటూ ఇటూ తిరిగి ఏదోవిధంగా బండి తీసుకువచ్చాడు. ఏమయినా సాధించగలడు.

నాలుగు పొట్లాలు తీసుకుని మాలో కలుసుకున్నాడు. వాళ్ళు ముగ్గురూ పొట్లాలు విప్పేరు. నా చేతిలోని పొట్లం అలానే ఉండిపోయింది. ఆ పొట్లం ప్రసాదు చూస్తే ఎగిరి గంతేసేవాడు. తాను కొంచెం తిని ఇంట్లో అందరికీ పెట్టేవాడు. ఇప్పుడు బండిలో ఉన్నాడు. బండి నెమ్మదిగా వెళుతున్నది.

"పొట్లం విప్పవోయ్. . ." అని భయపడుతూ నెమ్మదిగా అన్నాడు విశ్వం. విశ్వం అభిమన్యుణ్ణి గురించి ఏదో కథ చెబుతున్నాడు.

ఆకలికి తట్టుకోలేక పొట్లం విప్పేను. నోరు ఎందుకో బిరడు కట్టుకుపోయింది. ఆ పొట్లంలో పకోడీలు, బజ్జీలు ఉన్నాయి. ఒక్కొక్కటే నములుతున్నాను.

"ఆకలికిమించిన అగ్ని మరోటి లేదు. మనిషిని దహించి వేస్తుంది" అంటున్నాడు సీతాపతి.

నా దగ్గిర తుపాకి ఉంటే సీతాపతిని కాల్చి పారేద్దును!

పోయిన దీపావళికి ప్రసాదుకు గన్ కొని ఇస్తే ఇల్లంతా ఎగిరేడు. నేనోసారి ఆఫీసునుండి ఇంటికి వచ్చినప్పుడు నా వైపే గురిపెట్టి ఠప్ మనిపించాడు. ఆ తుపాకిలో శబ్దం తప్ప మరేం రాలేదు.

> **భాగ్యభోగాలు**
>
> భాగ్యభోగాల హంసతూలికా తల్పాలమీద చాలా సామ్రాజ్యాలంతరించిపోయాయి.
>
> —యంగ్

ప్రసాదుకు పెట్టకుండా పకోడీలు తింటూ నడుస్తున్నాను. రోడ్డుమీద అందరూ నా వైపే చూస్తున్నారు.

* * *

నెమ్మదిగా ఊరి పొలిమేరలు దాటేం . . . ఊరికి ఉత్తరాన. . .

"అదుగో, వచ్చేశాం. . ." అన్నాడు సీతాపతి, చూపుమేర దూరంలో ఎక్కడా వెలుతురు కనిపించడం లేదు.

బండి ఆగింది.

"నా కిచ్చేదేదో ఇచ్చేయండి, బాబూ. . . చాలా పొద్దు పోయింది. పోతాను"' అన్నాడు బండివాడు.

జేబులోంచి డబ్బు తీసి ఇచ్చాను. . .

బండివాడు ముఖం చిటచిటలాడించి నా వైపు అదోలా చూశాడు. వాడికికూడా చులకనై పోయాను నేను.

"నా కీ పాటికి మూడు నాలుగు బాడుగలు వచ్చేవి... చాలా ఆలస్యం అయిపోయింది . . . మరో రెండు రూపాయలు . . ." అన్నాడు.

ఈ బండివాళ్లకున్న తెగులే ఇది. ఎంత ఇచ్చినా తృప్తి ఉండదు. ఎంత వస్తే అంత పిండుదామని చూస్తారు.

నాకు కోపం వచ్చింది. అనుకున్న దానికన్నా ఒక దమ్మిడీ ఎక్కువ ఇవ్వనన్నాను.

"చచ్చినోణ్ణి బండిలో వేసుకుని ఎవరు తీసుకు వస్తారండీ . . . ఆ అయ్యగారి మాట తీసేయలేక వచ్చాను. మా బండివాళ్ళు అసలు ఒప్పుకోరు. ఏదో నాలుగు డబ్బులు వస్తాయనే వచ్చాను. ఇంటిదగ్గిర నా పెళ్లాం రోగంతో మూలుగుతున్నది. . ." అన్నాడు.

నేను ఇవ్వనంటే ఇవ్వనన్నాను.

బండివాడు లుంగీ పైకి మడిచి రెండు అడుగులు ముందుకు వేసి,"అయితే బండి మళ్లిస్తాను. బయలుదేరినచోటుకే తీసుకెళ్లి అక్కడ వదిలేస్తాను. మీ ఇష్టం. . ." అన్నాడు.

నాకు తిక్క రేగిపోయింది. అసలే కోపం. అందులో వీడు ప్రసాదును చచ్చినోడు అంటున్నాడు. మళ్లీ తీసుకెళ్లి వాణ్ణి ఇంటిదగ్గిర వదులుతాను అంటున్నాడు. బండివాణ్ణి కత్తితో పొడిచి చంపుదామా అనిపించింది.

అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

జనరంజకమైన తలనూనె లక్షలాది ప్రజలచే వాడబడుచున్నది...
కేశవర్ధిని
30 ఏండ్ల పైబడి ఇంటింటా పేరు పొందినది.

కేశవర్ధిని హెయిర్ ఆయిల్
మదువైన, ఆరోగ్యవంతమైన పట్టువలె మెత్తనైన జుట్టుకు.
కేశవర్ధిని రెడీ మిక్స్
హాజరుగా వాడటానికి.
కేశవర్ధిని షాంపూ
మెత్తటి, పరిమళవంతమైన జుట్టుకు.
కేశవర్ధిని ప్రొడక్ట్స్
మద్రాసు-14

తెలంగాణాసహా ఆంధ్రప్రదేశ్ కు డిస్ట్రిబ్యూటర్లు :
ప్రగతి ఏజన్సీస్,
పో. బా. నం. 178, పులిపాటివారి వీధి, విజయవాడ.

కత్తి లేదు. డొక్కలో తందామా అనిపించింది బలం అంతా పుంజుకుని. వాడి వాలిక కోసేస్తే మరీ బావుంటుంది.

"వీడి కింత పొగరా? స్కౌండ్రల్ . . . చూడు, సీతాపతి, వీ డేమంటున్నాడో!" అన్నాను.

. . . .

"ఏందయ్యా, పొగరు గిగరు అంటున్నావ్ . . . మాటలు జాగ్రత్తగా రానీ. . ." అని ఒక అడుగు ముందుకు వేశాడు బండివాడు.

నేను వాడి చొక్కా అందుకుని ఒక్క లాగు లాగాను.

బండివాడి కళ్లు ఎర్రగా జ్యోతులల్లే ఉన్నాయి.

వాడు లుంగీ ఎగగట్టి, "క్యా బోల్తారే . . . మునర్. . ." అంటూ నా మీదికి చెయ్యి ఎత్తాడు. నాకు చెమటలు పోయడం, గజగజ వణకడం సీతాపతి గమనించి మా ఇద్దరి మధ్యకు వచ్చి . . . రాజీ ప్రయత్నంలో ఉన్నాడు.

"నేను తలుచుకుంటే మీ ముగ్గురి నెత్తురూ కళ్లజూసి. . . మీ అమ్మాయితో పాటు మీ ముగ్గుర్నీ ఇక్కడే పూడ్చిపెట్టి మరీ వెళతాను. . . నా తడాకా చూస్తారా?. . ." అని పళ్ళు పటపట కొరికాడు. చీకటి నిమిషనిమిషానికీ తరుముకు వస్తున్నది. రమాపతి, విశ్వం దూరంగా నిల్చుని ఉన్నారు.

సీతాపతి ఎలాగైతేనేం బండివాడికి, నాకు రాజీ కుదిర్చాడు. మరో రెండు రూపాయలు అదనంగా ఇచ్చి వదిలించుకున్నాను. సీతాపతి బండివాడికి ఓ సిగరెట్టుకూడా ఇచ్చాడు. సిగరెట్టు గట్టిగా దమ్ము లాగి, "అంత కోపమైతే ఎలాగండి, అయ్యగారూ. . ." అంటూ బండిని వెనక్కి తిప్పాడు.

నేను ప్రసాదును భుజాన వేసుకున్నాను. ప్రసాదు చల్లగా బరువుగా ఉన్నాడు. చిన్నప్పుడు వాణ్ణి ఎత్తుకున్నప్పుడు నా ముక్కూ, చెవులూ. . . మెత్తగా తన బుజ్జివేళ్ళతో నిమిరేవాడు. వాడి చేతులు కదిలిస్తుంటే బంగారుగాజులు, బుల్లివి, గలగలమనేవి . . . వెలం పిల్లవాడు.

ప్రసాదును భుజాన వేసుకుని రెండడుగులు ముందుకు వేశాను.

రమాపతి, విశ్వం. వెనక్కి తగ్గారు.

"ఇక నేను వెళతానోయ్. ఇంటి దగ్గర అర్జంటు పని ఉంది. . ." అన్నాడు విశ్వం. . .

"నేనూ వెళతాను. . . ఇంటి దగ్గర చుట్టా లున్నారు. అమ్మాయికి ఆరోగ్యం బిన్నగా లేదు. . . డాక్టరు దగ్గిరికి వెళ్లాలి" అన్నాడు రమాపతి. నాకు దుఃఖం పొర్లుకు వచ్చింది.

"సీతాపతీ, నీవూ వెళతావా?" అని దీనంగా అన్నాను. నా కసలు నోట మాట రావడం లేదు. . .

"నేనుంటాలేవోయ్. . . ఇంకా జరగవలసింది చాలా ఉంది" అన్నాడు సీతాపతి. ఆ మాటవింటే నాకు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లయింది. నేనూ, భుజాన ప్రసాదూ. . . పక్కన సీతాపతీ . . . పుణ్య భూమిలో. . . నెమ్మదిగా నడుస్తున్నాం . . .

రమాపతి, విశ్వం . . . కనుచూపుమేరలో లీలగా కనిపిస్తున్నారు. వాళ్ల తెల్లటి చొక్కాలు మాత్రం... వడివడిగా పోతున్నట్లుగా ఉన్నాయి. భుజాన ఉన్న ప్రసాదును కిందికి దించి, నేలమీద పడుకోబెట్టి

న్నాడు సీతాపతి. కిందంతా రాళ్ళు. . . మట్టి. . . చీకటి. . . ఎక్కడ ఏముందో తెలియడం లేదు. . . కటికనేలమీదయితే రాళ్ళు గుచ్చుకుంటాయి . . . అసలీ ప్రయాణం ఇంతసేపు పట్టిందేమా అని ఆలోచిస్తున్నాను. నెమ్మదిగా నడుస్తూ, మాట్లాడుకుంటూ వచ్చాం. ప్రసాదయితే ఈపాటికి పెద్ద పెద్ద అంగలతో పరిగెత్తుకుంటూ వచ్చి నిమిషంలో చేరేవాడు. వాడికి స్కూల్లో అన్నిగేమ్సులోనూ ప్రయిజులే. రన్నింగ్ రేస్ అయితే అసలు చెప్పక్కర్లేదు. రేసుగుర్రంలా పరిగెత్తుతాడు. . . ఎప్పుడు గెలిచినా వాడి స్నేహితులందరూ ఎత్తుకుని గాలిలో గిరగిర తిప్పి. . . "ప్రసాదు...హిప్. . . హిప్. . . హుర్రే..." అనేవాళ్ళు. వాడి బర్ డేకి బోలెడు ప్రజెంట్సు ఇచ్చారు వాళ్ళందరూ

నేనూ, సీతాపతీ అక్కడ కాసేపు నిల్చున్నాం.

"ఇక్కడ ఎవరూ లేరేం?" అన్నాను.

సీతాపతి అటూ ఇటూ చూస్తున్నాడు.

ఇక్కడ ఓ ఎంక్వైరీఆఫీసు లేదు. ట్యూబులైట్లు అంతకన్నా లేవు. ఫాన్ లేదు. ఎటు చూసినా కటిక చీకటి. . . నక్షత్రాల వెలుగులో మాత్రం అక్కడ ఎత్తువల్లాలు కనిపిస్తున్నాయి. చిన్న చిన్న మట్టి గోపురాల్లా ఉన్నాయి ... నల్లటి మట్టి...నల్లటి చీకటి. . . కీచురాళ్ల శబ్దం . . .

"నీ కెక్కడా కనపడ్డం?..." అని అటూ ఇటూ చూస్తున్నాడు సీతాపతి.

కాస్త మిణుకుమిణుకుమంటున్న నక్షత్రాలు కూడా కనిపించడం మానేశాయి. దట్టంగా మబ్బు ఆవరించి వులుముకుంటున్నది. . .

"నీ విక్కడే ఉండు. . . నేను వెళ్ళి. . . పిల్చుకు వస్తాను వాళ్ళే ... బహుశః వాడి ఇల్లుకూడా ఈ దరి దాపుల్లోనే ఉండవచ్చు. . ." అన్నాడు సీతాపతి.

ఆ మాట అవడం. . . రెండడుగులు వేయడం ఒకేసారి జరిగాయి. నాకు నోట మాట రాలేదు. సీతాపతి మోసం చేస్తాడా? నన్ను ఒక్కణ్ణీ ఈ కీకారణ్యంలో వదిలేసి. . . పోతాడా?. . . లేక నిజంగా వెతికి వాళ్ళే పట్టుకువస్తాడా? నా కెందుకో అడుగడుక్కీ సమస్యలే ఎదురవుతున్నాయి. ఎవర్ని నమ్మేందుకు వీలులేకుండా ఉంది. రమాపతి, విశ్వం అలా చేశారు. సీతాపతి ఏం చేస్తాడో?. . .

సీతాపతి వెళ్ళాడు. ఎంతసేపటికి రాడు. క్షణం ఓ యుగంగా ఉంది. టైమెంతయిందో చూసుకుందామంటే గడియారం ముల్లుకూడా సరిగా కనిపించడం లేదు.

నేను నిల్చునే ఉన్నాను.

ప్రసాదు కింద పడుకుని ఉన్నాడు.

చుట్టూ చీకటి. కళ్ళు పొడుచుకున్నా ఎటువైపూ . . . ఏదీ కనిపించడం లేదు. భరించలేని భయంకరమైన నిశ్శబ్దం. . . ఉండి ఉండి గాలిశబ్దం వినిపిస్తున్నది. కాస్సేపటికి ఎక్కడో నక్క అరుస్తున్న శబ్దం... నా ముక్కుపుటాల్లోంచి వచ్చే శ్వాస మాత్రం చాలా స్పష్టంగా వినిపిస్తున్నది. ఆ శ్వాస నాదేనని తెలుసుకోలేక పాము దగ్గర్లో ఉండి బుస కొడుతున్నదేమో అని ఆలోచన! ప్రసాదు కేం అపాయం లేదు కదా. . . అని వాడివైపు ఓ సారి చూశాను. ప్రసాదు కొంచెం పక్కకు పొర్లినట్టుగా కనిపించాడు. వాడివైపే మళ్ళీ మళ్ళీ కళ్ళు పెద్దవి చేసి చూశాను. ప్రసాదు కాలు కదిలినట్టుగా ఉంది. కాలువైపు చూశాను. చేతులవైపు చూశాను. ఏం చూసినా, ఎక్కడ చూసినా ఎక్కడా చలనం లేదు. అలసి సొలసి, హాయిగా భోంచేసి, సుఖంగా విశ్రాంతి తీసుకుంటూ పడుకున్నట్టుగా ఉన్నాడు.

చీకటి మీదిమీదికి చేతులు జాపుతూ వస్తున్నట్టుగా ఉంది. . . చీకట్లో చూస్తున్నకొద్దీ ఏవో ఆకారాలు కనిపిస్తున్నట్టున్నాయి. అవి మళ్ళీ కరిగిపోతున్నట్టు. . . మళ్ళీ ఆకారాలు. . . మళ్ళీ శూన్యం. . . ఎక్కడో నక్క అరుపు. . . చెవులు మూసుకున్నాను. కళ్ళు మూసుకున్నా, తెరిచినా ఒకటిగానే ఉంది. కాళ్ళు లాక్కుపోతున్నాయి. కూచుందామంటే ప్రసాదును మరీ దగ్గిరగా చూడాలి. . . వాడివైపు చూడ బుద్ధి కావడం లేదు. ప్రసాదుమీద విపరీతమైన కోపం వచ్చింది. ప్రసాదు చిన్న చచ్చిపోయినా బావుండేది. లేక అది ఈవేళ ఉదయం జరిగినా బావుండేది. బాగా వెలుతురుండగా ఇక్కడికి చేరుకునేవాళ్ళం. ఎటూ గానివేళ మిట్టమధ్యాహ్నం కళ్ళు మూసేడు. క్రికెట్ ఆడుతూంటే వాడికి అది బాటింగ్ టైము. బొంబే వెళ్ళినప్పుడు వాడికి జూనియర్ క్రికెట్ సెట్ తెస్తే. . . ఆ సంతోషం పట్టలేక ఇల్లంతా ఎగిరేడు. ఎన్నిసార్లో థాంక్స్ చెప్పేడు. వాడికి పరవశత్వం కలిగింది . . .

ఇంతలో ఉలిక్కిపడ్డాను. ఒళ్ళు జలదరించింది. టప్ మని ఒక చినుకు నా నెత్తిమీద పడింది. ఒకటి, రెండు, మూడు చినుకుల టపటప ... వాన వాన. రెండు చేతులు అడ్డం పెట్టుకున్నాను. బాణంలా దూసుకుపోతున్నాయి నా లోకి చినుకులు . . . వాడి చినుకులు. . . బరువైన చినుకులు . . . చీకటి చినుకులు. . . చిందులు తొక్కే చినుకులు. . . ఆ చినుకులు ప్రసాదుమకూడా పొడుస్తున్నాయి. ప్రసాదుకి వానంటే అసలు పడదు. ఇట్టే జలుబు చేస్తుంది . . . వానలో తిరగద్దురా అని వాళ్ళమ్మ ఎప్పుడూ కేకలువేస్తూనే ఉంటుంది. లేదమ్మా... లేదమ్మా అంటూ . . . అమ్మకు నచ్చచెప్పేవాడు ...

ప్రసాదు తడుస్తున్నాడు.

నేను తడుస్తున్నాను.

ఈ వానకు బొత్తిగా జాలి లేదు. గుర్రబ్బండివాడికీ నా మీద జాలి లేదు. వాన కెలా ఉంటుంది?... సీతాపతికి నా మీద జాలి ఉంది. అయితే వెళ్లినవాడు ఇంకా రాడేం? చీకటంటే నాకు భయమని మా శ్రీమతి కొక్కదానికే తెలుసు. చీకటి నా మీదికి రాకుండా ఎప్పుడూ జాగత్త పడుతుంది. సీతాపతికి ఆ విషయం తెలియదు. అందుకే నన్ను చీకట్లో వదిలేసి వెళ్లాడు. లేకపోతే సీతాపతికికూడా చీకటంటే భయమేమో! అందుకే ఇక్కడనుండి పారిపోయినాడేమో! ఈ అంధకారం అందరికీ అందవికారంగానే కనపడుతుందేమో! స్నేహితులంటే అంతా పైపై స్నేహమే. ఎవరూ ఎవరికీ ఏమీకారు. ఎవరికి వారే. ఒకరు ఒకరి మీద జాలిగాని, సానుభూతిగాని చూపించవలసిన అవసరం లేదు. అలా చేయాలని మనిషి ఉద్యోగనియమాలలో ఎక్కడా రాసిపెట్టలేదు. ఒకవేళ రాసినా, అది ఉల్లంఘిస్తే తగు చర్య తీసుకోడానికి ఎవరికి అధికారం ఉంది?

ప్రసాదు చావుకాదు కాని, నాకు చావు మూడింది.

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల
ఆరోగ్య సౌభాగ్యానికి
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
100. ఐ.సి.రోడ్. మదరాసు 17.

తప్పక చదవండి
పాణ్యం చంద్రమౌళి. రచన
నటసామ్రాట్
పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు
చలనచిత్ర జీవితచరిత్ర
పలు క్రొత్త సంగతులతో
రంగుల హంసలతో అతి
రమణీయంగా తయారైనది
వెల మూడు రూపాయలు
ఏజంట్లకు 25% కమీషన్ ప్రతి
వందకాపీలు మించితే 30% ఇవ్వ
బడుతుంది. నేడే మీ ఆర్డర్సును
ఈ అడ్రస్సు మనియార్డరుతో
పంపవలసిన చిరునామా...
శ్రీ పబ్లికేషన్సు
హిందూపురం. ఏ.పి.

పన్నెండేళ్లకే వాడికి టైఫాయిడ్‌జ్వరం ఎందుకు రావాలి? వచ్చినా అది పోకుండా వాణ్ణే ఎందుకు అంటి పెట్టుకుని ఉండాలి? డాక్టరు ఎన్నో ఇంజక్షన్లు ఇచ్చి వాడి శరీరం అంతా చిల్లులతో నింపేడు. అభిమన్యుణ్ణి అన్ని వేపులనుండి బాణాలతో గుచ్చినట్టుగా ఉంది. చివరివరకూ "ఫరవాలేదు, ఫరవాలేదు. . ." అని అంటూనే ఉన్నాడు డాక్టరు. ఎవరికి ఫరవా? తనకా, ప్రసాదుకా?. . . క్రితంరాత్రి నిద్రలో కలవరించాడు ప్రసాదు. నల్లగా లావుగా ఎవరో భటుల్లాంటివాళ్ళు కనిపించి వాణ్ణి రమ్మంటూ సైగ చేశారట. అప్పుడు తాగినవాడు నైకంలో మాట్లాడినట్టుగా నిషలో మాట్లాడాడు. వాళ్ళు పొరపాటున ఎక్కడికో వెళ్లిపోవలసి ఇక్కడికి వచ్చిఉంటారు. ఎడ్రస్సులో ఏదో తికమకపడి ఉంటారు. న్యాయం కోసం హైకోర్టులో రిట్ పడేస్తే. . . వల్లకాట్లో రామనాథయ్య!. . . ప్రసాద్ తరఫున ఎవరు వాదిస్తారు?

సీతాపతి ఇంకా రాలేదు. రాడేమో! ఈ చీకటి నన్ను వదలడం లేదు. పాములా చుట్టుకుంది. నా శరీరంలో కొంచెంకూడా ఖాళీ లేకుండా ముట్టేసింది.



చిత్రం— మునగపాటి శివరామకృష్ణ

క్షణక్షణానికీ ఆ చుట్టు బిగుసుకుంటున్నది. ఉక్కిరి బిక్కిరి అవుతున్నాను. అంతా చుట్టుకుని పడగ ఎత్తి నా మీద ఊదుతున్నది ... చినుకుల వేగం కొంచెం తగ్గింది. చలిగాలి చెవుల్లోంచి దూసుకు పోతున్నది.

ఎక్కడో దూరంగా మాటలు వినపడుతున్నాయి. మినుకుమినుకుమంటున్న సన్నని వెలుతురుకూడా పొక్కేపే వస్తున్నది.

'హమ్మయ్య . . .' అనుకున్నాను.

అవును. . . ఆ వస్తున్నది సీతాపతే అయి ఉండాలి... వెలుతురు ఇంకా దగ్గరగా వస్తున్నది.

సీతాపతే . . . పక్కన నల్లగా పొడుగ్గా ఉన్నతను వస్తున్నాడు. చేతిలో పార, పలుగు ఉన్నాయి. ఒక చేతిలో తాటాకుగొడుగు ఉన్నది. సీతాపతి లాంతరు పట్టుకుని నడుస్తున్నాడు.

నాకు దేవుడు ప్రత్యక్షం అయినట్టుగా ఉంది.

అతను వస్తూనే పలుగు, పార కింద పడేశాడు.

"ఇతన్ని వెదికి పట్టుకునేటప్పటికి తలప్రాణం తోకకి వచ్చిం... అన్నాడు సీతాపతి. . .

అతను కొంచెంగా తూలుతున్నాడు. ప్రసాదువైపు చూస్తున్నాడు.

ఇంక పనికి ఉపక్రమిద్దాం అన్నాడు సీతాపతి.

"కానీవోయ్. . ." అని పురమాయించాడు సీతాపతి.

పలుగు, పార తీసుకుని ప్రారంభించాడు. అటు పక్క ఇటు పక్క రెండు చిన్న గోపురాలున్నాయి, మట్టివి.

"ఇంత మరీ దగ్గరగానా? మరోచోట చూద్దాం" అన్నాను.

"ఎక్కడైతే ఏమిటోయ్!" అన్నాడు సీతాపతి.

మేము అటూ ఇటూ చూశాను. కొద్దిగా ఖాళీగా ఉన్న స్థలం కనిపించింది.

"అక్కడయితే?" అన్నాను ఆ స్థలాన్ని చూపిస్తూ.

"సరే, అక్కడే కానిద్దాం" అన్నాడు సీతాపతి.

నా మాటకు విలవ ఇచ్చి తవ్వుతున్నవాణ్ణి ఆపమన్నాడు సీతాపతి.

మా మాటలు విని అతను పలుగు, పార తీసుకుని మేము చూపించిన స్థలం వైపుగా వెళ్లాడు. ఆ లాంతరు వెలుతురు స్పష్టంగా కనిపిస్తోంది. ట్యూబ్‌లైటు కన్నా కాంతిగా ఉంది హరికేన్‌లాంతరు.

గబగబా గుంట తవ్వేశాడు. ఆ గుంట బొత్తిగా లోతు లేదు. పొడుగూ లేదు. మహాఉంటే మూడు అడుగుల పొడుగుంటుంది. . .

తవ్వుతున్నప్పుడు అతనిలో ఓ విధమైన విసుగు కూడా కనిపిస్తున్నది. గబగబా ప్రసాదు దగ్గరికి వచ్చాడు. అమాంతం రెండు చేతులతోనూ లేవ నెత్తాడు. ఆ ఎత్తుకోడంలో ఓ విసురు ఉంది. ఏ కీలు కా కీలు ఊడిపోతుందేమో అనేట్టుగా ఉంది. రైల్వేప్లాట్‌ఫారంమీద పోర్టరు ఓ పెద్ద బరువును నిర్లక్ష్యంగా లేవనెత్తినట్లుంది. . .

ప్రసాదుకు ఇంజక్షను ఇస్తుంటేనే చూళ్లేక మొహం అటు తిప్పుకునేవాణ్ణి. ప్రసాదుని తీసుకు వెళ్లి ఆ గుంటలో పడేశాడు. మొహం అటు తిప్పు కున్నాను. మొహం రెండు చేతులతోనూ కప్పు కున్నాను. హరికేన్‌లాంతరు నా వైపే చూస్తున్నది.

ప్రసాదు కోపం ప్రాణం గిలగిలలాడింది. అటు వైపు చూశాను. నడుంవరకే ప్రసాదు శరీరం లోపల ఉంది. కాళ్ళు బయటకు వచ్చినాయి.

"అదేమిటోయ్, అంత చిన్నగుంట తవ్వేవ్? వా డసలే కా పొడుగు పిల్లవాడు. మరికొంచెం తవ్వు..." అన్నాను. . .

"భలేవారండి. . . ప్రాణం లేనివాడికి. . . ఎంత గుంటయితే నేమిటండి. . ." అంటూ పారతో మట్టి తీసి లోపల వేస్తున్నాడు గుంట పూడ్చడానికి.

"కాళ్ళు బయట ఉంటే ఎలా. . ." అన్నాను.

"బయట ఎందుకు ఉంటాయి. . . చూడండి మీరు. . ." అంటూ కాళ్ళు రెంటినీ లోపలకు నొక్కేశాడు, పారతో మట్టిని నింపుతూ. ప్రసాదుకు ఎంత నొప్పి కలిగిందో!

"లోతుకూడా ఎక్కువ తవ్వలేదు కదా, పై మట్టిని నక్కలు గీరేసి ప్రసాదును ముట్టుకోవూ తెల్లవారేటప్పటికి?" అన్నాను. . .

అతను నిమగ్నా హేళనగా ఒక నవ్వు నవ్వాడు.

నాకు కోపం వచ్చింది.

"మామూలు ప్రకారం నీకు డబ్బు ఇస్తున్నాంగా. కొంచెం పెద్దగుంట తవ్వితే నీ దేం పోయింది?" అన్నాను.

"మీ రిచ్చే డబ్బుకు ఇది చాలు. . ." అన్నాడు.

పిచ్చికుక్కలా అతనిమీద పడి కరుద్దా మనుకున్నాను.

"అయ్యగారూ, పని పూర్తయిపోయిం"దన్నాడు.

నా పిడికిలితో నిండా మట్టి తీసుకుని అక్కడ చల్లాను. సీతాపతికూడా చేత్తో కొంచెం మట్టి వేశాడు.

ప్రసాదు తలమీద భోగిపళ్ళు పోసినట్టే అయింది. వాడికి అయిదేళ్లప్పుడు భోగినాడు. . . రేగిపళ్ళు, పువ్వులు, శనగలు, అక్షింతలూ, రాగినయాపైసలూ అన్నీ కలిపి నెత్తిమీద పోస్తే, చప్పట్లు కొట్టి కిలకిలా నవ్వుతూ ఎగిరేడు. ఆ నవ్వు ఇంకా వినిపిస్తూనే ఉంది. ఆ నెత్తిమీదనే ఈ మట్టి వేశాను. . .

"బాబూ, ఇంత రేత్రికాడ వచ్చాను, నా మీద దయ ఉంచండి" అన్నా డతను.

సీతాపతి సంఖ్య చెప్పాడు. జేబులోంచి తీసి ఇచ్చాను.

"ఇదేంది? అయ్యగారూ, ఇంత కొంచెమా?. . ." అన్నాడు. . .

"ఇంతకాక మరెంత?. . ." అన్నాను.

"అయితే నే నసలు వచ్చేవాణ్నే కాదు. . . ఇంత రేత్రికాడ. . ." అని విసుక్కున్నాడు.

"మరేం చేస్తాం. . . ఇంకొంచెం ఇవ్వు. . ." అన్నాడు సీతాపతి.

సీతాపతి ఆజ్ఞ శిరసావహించాను. సీతాపతి దేవుడు... అతడు నిప్పుల్లో దూకమన్నా దూకుతాను.

పలుగు, పార తీసుకుని ఒక చేత్తో లాంతరు పుచ్చుకుని అతను వెళుతున్నాడు తృప్తిగా. . .

ఖాళీ చేతులతో నడుస్తున్నాను. ఒక్కసారి వెనక్కి చూశాను, ప్రసాదు పిలుస్తున్నట్టుగా. అంత చీక ట్లోనూ ఒక్కణ్ణీ వదిలేసి వస్తున్నాను. భయపడతా డేమో!

సీతాపతి మౌనంగా నడుస్తున్నాడు. . .

పుణ్యభూమిలోంచి రోడ్డుమీదికి వచ్చాం. చీకటి తరుముతూనే ఉంది. . . సీతాపతిని కావలించు కుండా మనిపించింది! ★